# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 336 | వరంగల్ | ఆదివారం, 18 అక్టోబర్ 2026 | పేజీలు : 02


# అమెరికాలో బతుకమ్మ వేడుకలు

## ముఖ్య అతిథిగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి

పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి: అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం ఫ్రెస్నో లో శ్రీకృష్ణ బృందావన మందిరం (హిందూ టెంపుల్ ఆఫ్ ఫ్రెస్నో) ఆధ్వర్యం లో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, WETA ఫౌండర్ & చైర్మన్ శ్రీమతి హన్మాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని పూజించారు.









# వైభవంగా మహా చండీ హోమం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి : శ్రీ రాజ దుర్గాభవాని మాత సేవాసమితి ఆధ్వర్యంలోని పాలకుర్తి మండల కేంద్రంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి అతి ప్రీతికరమైనటువంటి మహా చండీహోమాన్ని వైభవంగా, భక్తుల కనుల పండుగ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజ దుర్గ భవాని మాత సేవాసమితి అధ్యక్షురాలు జోగిని భవాని మాత చౌదరి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.**

# ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి పరిస్థితులు

## యాసంగిలో వరి సాగును తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలు

జనగామ, పాలకుర్తి వాణి: జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే నీటి ఎద్దడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, 2026-27 యాసంగి సీజన్‌లో వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్స హించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వ్యవసాయ శాఖ అధికారు లను ఆదేశించారు. రైతులకు పంటల మార్పిడిపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలు, పెట్టుబడి, మార్కె టింగ్ సదుపాయాలను ముందుగానే అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ యాసంగి పంటల సాగు ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావే శంలో డీఏఓ అంబికా సోనీ, ఏడీఏలు అపర్ణ, వసంత సుగుణ, ఎంఏఓలు, ఏఈఓలు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి




జనగామ, పాలకుర్తి వాణి: ఎస్ఐఆర్ పెండింగ్ దరఖాస్తు లను త్వరితగతిన పరిష్కరిం చాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కలెక్టర్ల కు సూచించారు. శనివారం, ఎస్ఐఆర్, పట్టభద్రుల ఎమ్మె ల్సీ ఓటరు నమోదు, తదితర అంశాలపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.

# ఎస్సై సృజన్‌కు నాయకుల సత్కారం




**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** పాలకుర్తి మండల కేంద్ర పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సృజన్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సత్కరించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామపంచాయతీ ఒకటవ వార్డు సభ్యులు పాలకుర్తి పట్టణ కాంగ్రెస్ వచ్చిందని యువజన అధ్యక్షులు నరేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలేంద్ర సంపత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్య క్షులు గాదెపాక భాస్కర్ సత్కరించిన వారిలో ఉన్నారు.

పాలకుర్తి వాణి

2

epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | ఆదివారం, 18 అక్టోబర్ 2026



# ఆడబిడ్డల ఆనంద హేల బతుకమ్మ సంబరాలు

- **లయన్స్ గవర్నర్ సుధాకర్ రెడ్డి**
- **జనగామలో ఘనంగా లయన్స్ బతుకమ్మ సంబరాలు**

**పాలకుర్తి వాణి, జనగామ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగ అన్ని కుటుంబాల ఆడబిడ్డలకు ఆనంద హేల అని లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక బతుకమ్మ కుంట ప్రాంగణంలో లయన్స్ క్లబ్ జనగామ సౌభాగ్య ఆధ్వర్యంలో పట్టణంలోని 9 లయన్స్ క్లబ్ ల సమ్మేళనంగా ఘనంగా నిర్వహించారు. లయన్స్ గవర్నర్ పిలుపు మేరకు జనగామ పట్టణంలోని జనగామ , ఆబాద్, మిలీనియం, సూర్య, బి బాయ్స్, డైమండ్స్, కింగ్స్ , గ్రేటర్, సౌభాగ్య లయన్స్ క్లబ్‌ల సభ్యులు, లయన్ లేడీస్ ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను అలంకరించి, ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ఐకమత్యానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిందనీ గవర్నర్ అభివర్ణించారు. ఈ వేడుకలో పాల్గొన్న ప్రథమ ఉప జిల్లా గవర్నర్ లయన్ పి. హరికిషన్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశురాములు శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మల అలంకరణ పాటు ఆఆట పాటల తో అలరించిన మహిళలను అభినందించారు. అలాగే వారిని ప్రోత్సహించి సహకరించిన జిల్లా మార్కెటింగ్ చైర్మన్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్, రీజియన్ చైర్మన్ లయన్ జైన రమేష్, పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ చందుపట్ల రవీందర్ రెడ్డి జనగామ ఏరియా లీడర్ లయన్ కె. రాజశేఖర్ రెడ్డి, జి ఎం.టి. కోఆర్డినేటర్ లయన్ ఎ. భిక్షపతి లను అతిథులు అభినందిం చారు. ఈ వేడుకలో జడ్జీలు గా వ్యవహరించిన కమిటి సభ్యుల నివేదిక ప్రకారం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ ఏడవ రోజున జనగామ లోని లయన్స్ క్లబ్ ల పక్షాన సంబరాలు నిర్వహించుటకు వచ్చిన ప్రతిపాదనను పాల్గొన్న అన్ని లయన్స్ క్లబ్ ల సభ్యులు ముక్తకంఠంతో ఆమోదించారు. ఈ వేడుకలో జోన్ చైర్మన్లు కన్నా శ్రీనివాస్, బానోత్ రవి నాయక్, గొడిశాల శివరామకృష్ణ, రీజియన్ సెక్రటరీలు తీరుపల్లి కృష్ణా రెడ్డి, శ్రీరాం శ్రీనివాస్, జిల్లా క్యాబినెట్ సభ్యులు పబ్బ చంద్రశేఖర్, ఎ.నర్సిరెడ్డి, బైరు వెంకటెశ్వర్లు, దోర్నాల వెంకటేశ్వర్లు, నాగబండి రవీందర్, కె. మధుసూదన్, కుతాటి ఉపలయ్య, ఎల్. శంకర్ లింగం తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మిలీనియం క్లబ్ అధ్యక్షుడు బాల్దే మల్లేశం, సూర్య క్లబ్ అధ్యక్షుడు లయన్ నాంపల్లి శ్రీనివాస్, ఆబాద్ క్లబ్ అధ్యక్షుడు వనమాల సోమయ్య, రేనుకుంట కృష్ణ, బెలిదే వీరన్న, జె. అశోక్ రెడ్డి, ఉస్మాన్, వై. లక్ష్మీనారాయణ, డా. కె. మల్లారెడ్డి, జి. బలకేశవ రెడ్డి, పానుగంటి యాదగిరి, బత్తిని శ్రీనివాస్, వివిధ క్లబ్‌ల ప్రతినిధులు, లయన్స్ మిత్రులు, లయన్స్ లేడీస్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ జనగామ సౌభాగ్య సభ్యులు ఎస్. జయలత, టి. భారతమ్మ పజ్జూరి శారద, బి. శ్రీలత, పబ్బ భాగ్యలక్ష్మి, చందా మాధవీలత బెలిదే రాజేశ్వరి తదితరులు కార్యక్రమాన్ని పర్య వేక్షించగా ఇతర క్లబ్ ల మహిళా సభ్యుల ప్రత్యేక చొరవతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలో పట్టణ లయన్స్ క్లబ్ ల నుండి పాల్గొన్న వారిలో జైన సంధ్యా రాణి, జి. క్యాథరిన్, టి. సుభాషిని రాణి, కన్న సత్యమ్మ, వనమాల శోభారాణి, రేణుకుంట రాజేశ్వరి, కన్న స్రవంతి, దుడుక లహరి, శ్రీరామోజు సిందుజ, మేకల మాలతి, యేల శ్వేత, బాల్దే సువర్ణ, ఏనుగు ఊర్మిళ, కడకంచి స్వరూప, బై రు విజయ, పానుగంటి సంతోషిణి, నల్ల కవిత, బి. మంజుల, వై. అరుణ తదితర మహిళలతో పాటు పట్టణం లోని అన్ని లయన్స్ క్లబ్‌ల మహిళలు ఐక మత్యంతో పాల్గొని బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని పలువురు మహిళలు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.





# మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా కిరణ్

**ప్రధాన కార్యదర్శిగా లకావత్ నాగరాజు నాయక్**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాలకుర్తి మండలంలో ఉప సర్పంచ్‌ల ఫోరం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పాలకుర్తి మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా పాలకుర్తి ఉపసర్పంచ్ గాదెపాక కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా లకావత్ నాగరాజు నాయక్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండలంలోని ఉప సర్పంచ్‌లందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామ పంచాయతీల బలోపేతం కోసం సమన్వయంతో పనిచేయాలనే ఉద్దేశంతో ఫోరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో ఉప సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యల కోసం సమష్టిగా కృషి చేయడం, ఉప సర్పంచ్‌ల హక్కులు మరియు బాధ్యతలపై అవగాహన పెంపొందించడం వంటి అంశాలకు ఫోరం ప్రాధాన్యత ఇవ్వనుంది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గాదెపాక కిరణ్, ప్రధాన కార్యదర్శి లకావత్ నాగరాజు నాయక్‌లు మండలంలోని ఉప సర్పంచ్‌లందరినీ కలుపుకొని, గ్రామాల అభివృద్ధి కోసం ఐకమత్యంతో పనిచేస్తామని పేర్కొన్నారు.

**నూతన కమిటీ వివరాలు..**

గౌరవ అధ్యక్షులు జంపాలపుష్పలీలఅంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బేజాడి సురేష్, ఉపాధ్యక్షులు పూజారి సురేష్,గోనె మహేందర్, కోశాధికారి కత్తుల ఎల్లయ్య, ప్రచార కార్యదర్శి మారేపల్లి బిక్షపతి, సంయుక్త కార్యదర్శులు పడిసే అశోక్, గుగులోత్ కమలమ్మ వాసు నాయక్, ఫోరమ్ సభ్యులు లకావత్ వెంకన్న నాయక్, భుక్య సురేష్ నాయక్,భూక్యా సంగీత నరేష్ నాయక్,బానోత్ వీరన్న నాయక్, లకావత్ బాలు నాయక్, దాసరి ఉప్పలయ్య లను నియమించారు.




# పట్టభద్రుల ఓటు నమోదు సహాయక కేంద్రాన్ని ప్రారంభించిన సురేష్ నాయక్

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియలో భాగంగా కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఓటు నమోదు సహాయక కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రారంభించారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీస్ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటు నమోదు చేసుకోనీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపులో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్, మసరం రవీందర్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, పసునూరి మధుసూదన్, వెన్నం శ్రీనివాస్, మనోహర్, దూదిమెట్ల యాకేష్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ గుండెబోయిన ఉప్పలయ్య, అందె మల్లయ్య, నూతనగంటి నాగరాజు, మార్గం రవీందర్, గంగాధరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341